క్లుప్తంగా

వైఎస్సార్ బీమా నగదు పంపిణీ



కొండపి(మర్రిపూడి): కొండపి మండలం పెట్లూరు గ్రామానికి చెందిన ఆరెతోటి వసంత కుమార్ అనారోగ్య కారణాలతో ఆదివారం మృతి చెందాడు. ఆయన కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద లక్ష రూపాయలు మంజూరయ్యాయని గ్రామ సచివాలయ కన్వీనర్ సీహెచ్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. సోమవారం వసంతకుమార్ కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అందించారు. మిగిలిన నగదు త్వరలోనే అందిస్తామని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రామలక్ష్మమ్మ చెప్పారు.

స్పందనకు 24 అర్జీలు

కనిగిరి రూరల్: ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనకు 24 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కనిగిరి మండలం నుంచి 10, సీఎస్‌పురం 1, హెచ్‌ఎంపాడు 1, పీసీపల్లి 1, దర్శి 1, మర్రిపుడి 5, దొనకొండ 3, వెలిగండ్ల 1, కురిచేడు 1 అర్జీలను ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్‌కు అందచేశారు. డీఏఓ బసిరెడ్డి జయవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్లు, స్పందన అధికారి రఘురామయ్య పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు సహకరించాలి

పీసీపల్లి: మండలంలో శాంతి భద్రతలకు సహకరించాలని ఎస్సై కోటయ్య అన్నారు. గుడ్ ఈవెనింగ్ టు ఆల్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గుదేవారిపాలెం, బండ్లపాలెం గ్రామాల్లో ఎస్సై కోటయ్య ప్రజలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

హనుమంతునిపాడు: రబీలో సాగు చేసిన మినుము, అలసంద, కంది, మిరప, వరి సాగు చేసిన పంటలను వ్యవసాయాధికారి కేవీ రమణ పరిశీలించారు. మినుము, అలసందలో పల్లాకు, పచ్చపురుగులు, ఆకుముడుత తెగులును గుర్తించారు. ఏఓలు గోపీక్రిష్ణ, కేవీ రమణ, వీఏఏలు శెట్టి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శివాలయాల్లో కార్తీక పూజలు

టంగుటూరు: కార్తీక సోమవారం సందర్భంగా మండలంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్ములపాలెంలోని అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరాలయం, పంచముఖేశ్వర స్వామి 1116 శివలింగాల ఆలయంలో భక్తులు పూజలు చేశారు. పసుకుదురులోని పురాతన శివాలయం, టంగుటూరు, పొందూరు శివాలయాల్లో అభిషేకాలు నిర్వహించారు.

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో కోదండరామ ఆలయంలో సోమవారం రాత్రి కోటి దీపోత్సవ కన్నుల పండువగా సాగింది. సీతారాములు, హనుమంతుడిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

జరుగుమల్లి: మండలంలోని నర్శింగోలులో గంగా పార్వతి సమేత రామలింగేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ జ్యోతిష్కుడు, ఆలయ అర్చకుడు రామకృష్ణ శాస్త్రి గోత్ర నామార్చనలు చేశారు. దావగూడూరులోని ప్రసన్న చెన్న కేశవ స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఉండవల్లి బాల బ్రహ్మచారి ఆలయంలో పూజలు నిర్వహించి మాలధారులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.



జమ్ములపాలెంలో ప్రత్యేక అలంకరణలో పంచముఖేశ్వరుడు



నర్శింగోలులో అభిషేకాలు చేస్తున్న భక్తులు

ఆడుదాం ఆంధ్ర విజయవంతం చేయాలి



సచివాలయ సిబ్బందికి కిట్లు అందజేస్తున్న ఎంపీపీ



వెలిగండ్లలో మాట్లాడుతున్న ఎంపీపీ మహాలక్ష్మి



మాట్లాడుతున్న ఎంపీడీఓ షేక్ జమీఉల్లా

వెలిగండ్ల: ఈ నెల 15వ తేదీ నుంచి జరగనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ రామన మహాలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై విద్యాశాఖ అధికారులు, పాఠశాలల హెచ్‌ఎంలు, పీడీలు, పీఈటీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ టి.సుకుమార్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర పోటీలకు సంబంధించి ప్రతిరోజూ ఆన్‌లైన్ చేయాలన్నారు. సచివాలయాల వారీగా కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, ఎంఈఓ డి.రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి సచివాలయ పరిధిలో విజయవంతం చేయాలని ఎంపీడీఓ కె.లలిత, ఏఓ కృష్ణారావు అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై పీడీలు, పీఈటీలు, వలంటీర్లు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అనంతరం క్రీడా సామగ్రిని అందజేశారు.

పీసీపల్లి: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో క్రీడా సామగ్రి అందజేశారు. కన్వీనర్ బొర్రారెడ్డి, జెడ్పీటీసీ ఓకేరెడ్డి, ఎస్సై కోటయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పీసీపల్లి: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి క్రీడా సామగ్రి సచివాలయాలకు చేరినట్లు ఎంపీపీ అత్యాల జపన్య తెలిపారు. ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, జెడ్పీటీసీ ఓకేరెడ్డి, ఎస్సై కోటయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సింగరాయకొండ(మర్రిపూడి): గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ షేక్ జమీఉల్లా కోరారు. సింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా మాట్లాడుతూ.. బ్యాడ్మింటన్, క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడల్లో పాల్గొనేందుకు 15 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న వారు అర్హులని పేర్కొన్నారు. ఒక్కో క్రీడకు ముగ్గురు చొప్పున మొత్తం 15 మంది అధికారుల బృందంతో పర్యవేక్షిస్తున్నట్లు . తెలిపారు. ఇప్పటివరకు జిల్లా లోనే అత్యధికంగా ఈ మండలంలో 6 వేల మంది క్రీడాకారులు నమోదు చేసుకున్నారని ఇంకా రిజిస్ట్రేషన్‌కు మరో రెండు రోజులు సమయం ఉన్నందున మరింత మంది పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ నెల 15వ తేది నుంచి ఈ పోటీలు ప్రారంభమవుతాయని ఆయన వివరించారు.ఈ సందర్భంగా పోటీలు ఏ విధంగా నిర్వహించాలో అధికారులకు శిక్షణ ఇచ్చారు. పిడిలు జంషీర్, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

కనులపండువగా రథోత్సవం

సీఎస్‌పురం(పామూరు): మండంలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా స్వామి రథోత్సవం వైభవంగా సాగింది. ముందుగా అర్చకులు ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మంచికంటి మధు, భక్తులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌లో పొక్లెయిన్ సీజ్

జరుగుమల్లి: జరుగుమల్లి పరిధిలోని పాలేరు పరివాహక ప్రాంతంలో అక్రమంగా ఇసుక తవ్వుతున్న పొక్లెయిన్‌ను భూగర్భ గనుల శాఖ విజిలెన్స్ ఏడీ ఎం.ఈరేష్ సోమవారం ఉదయం సీజ్ చేశారు. జరుగుమల్లి రెవెన్యూ సర్వే నంబర్లు 339, 487లోని రీచ్‌లో ఆదివారం రాత్రి భారీగా ఇసుక తరలించారు. అందుకోసం అక్రమార్కులు రిజిస్ట్రేషన్ నంబర్ లేని పొక్లెయిన్‌ను వినియోగించారు. సమాచారం అందుకున్న భూగర్భ గనుల శాఖ విజిలెన్స్ ఏడీ ఈరేష్ తన సిబ్బందితో దాడి చేసి పొక్లెయిన్‌ను స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషనులో అప్పగించారు. దాడిలో భూగర్భ గనుల శాఖ విజిలెన్స్ ఆర్ఐ మురళీకృష్ణ, జరుగుమల్లి వీఆర్ఓ ఎన్.లక్ష్మి పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ దాడులు

టంగుటూరు: విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు తప్పవని ఆ శాఖ ఈఈ శ్రీనివాసులు హెచ్చరించారు. ఇంటెన్సివ్ ఇన్‌స్పెక్షన్ రైడ్స్ ప్రోగాంలో భాగంగా టంగుటూరు రూరల్ సెక్షన్‌లోని గ్రామాల్లో 27 బృందాలు సోమవారం తనిఖీలు చేపట్టాయి. 2,200 సర్వీసులను తనిఖీ చేసిన అధికారులు అడిషనల్ లోడ్, మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన 138 మందికి రూ.3.02 లక్షల జరిమానా విధించారు. విద్యుత్ శాఖ విజిలెన్స్ ఈఈ తోట శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మోహనరావు, డీఈ వినయ్‌కుమార్, రూరల్ ఏఈ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక భరోసానిస్తున్న సంక్షేమ పథకాలు

సీఎస్‌పురం(పామూరు): ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు పేదల కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తున్నాయని ఎంపీడీఓ సీహెచ్ రామచంద్రరావు, జేసీఎస్ మండల కన్వీనర్ భైరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పలపాడు సచివాలయం పరిధిలో సోమవారం సర్పంచ్ ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత లబ్ధి వివరాలతో కూడిన ప్రదర్శన బోర్డును ఆవిష్కరించారు. ఈఓపీఆర్డీ కె.సుందరరామయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ భైరెడ్డి తిరుపతిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు మేడబోయిన అటీలయ్య, పీఎస్ గోళ్ల చంద్రశేఖర్, సచివాలయ కన్వీనర్ బొర్రాజు రమణయ్య పాల్గొన్నారు.

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలంలోని పాకల-2 గ్రామ సచివాలయం పరిధిలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో ప్రజలకు డీబీటీ ద్వారా రూ.21 కోట్లు, నాన్ డీబీటీ కింద రూ.5.59 కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. సంక్షేమ లబ్ధి పట్టిక, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీలు గోళ్లమూడి అశోక్‌రెడ్డి, కొండూరి అంకయ్య, ఏపూరి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ బల్లెల ప్రభాకరరెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్లు గొల్లపోతు గోవర్ధన్, దామతోటి శ్రీను, వాయిల తాతయ్య, కేశవరపు కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వాసు పాల్గొన్నారు.

శివాలయాల్లో కార్తీక పూజలు

సీఎస్‌పురం(పామూరు): పవిత్ర కార్తీకమాసం, ఆఖరి సోమవారం కావడంతో భైరవకోనకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.ఆలయాలను దేవాదాయ, ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసరెడ్డి దంపతులు దర్శించుకున్నారు.

పీసీపల్లి: కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా మండలంలోని శైవక్షేత్రాలు కిటకిటలాడాయి. పెదయిర్లపాడులో వెలసిన మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

కనిగిరి రూరల్: కార్తీక మాసం సోమవారం సందర్భంగా పట్టణంతో పాటు, మండంలోని వివిధ శైవ క్షేత్రాల్లో కొలువు తీరిన శివునికి ప్రత్యేక పూజలు జరిగాయి. పట్టణంలోని కొండపై ఉన్న శివాలయంలో, దొరువు వద్ద ఉన్న శివాలయంలో, సాయిబాబా దేవస్థనంలో భవానీ శంకర స్వామికి విశిష్ట పూజలు జరిగాయి.

పామూరు: కార్తీకమాసం ఆఖరి సోమవారం సందర్భంగా స్థానిక వల్లీ సమేత భుజంగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు మహంకాళి శివప్రసాద్ భుజంగేశ్వరస్వామికి పంచామృతాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం, వల్లీ అమ్మవారికి కుంకుమపూజ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్‌తో పదో తరగతి విద్యార్థులు

మర్రిపూడి: మండలంలోని కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.ఆంజనేయులు మాట్లాడుతూ.. 10వ తరగతి విద్యార్థులకు ఏటా స్టడీ మెటీరియల్ అందజేస్తున్న బూచేపల్లి ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపారు. మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని కందుకూరు రోడ్డులో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో సోమవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి చైతన్యకృష్ణ విద్యార్థుకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఆరోగ్య పర్యవేక్షకులు మసూద్‌ఆలీ, రాజమ్మ, సీహెచ్ఓ సునీత, ఏఎన్ఎం భారతి, శ్రీనివాసులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.